


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :92 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 25 జనవరి 2026

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

## - ప్రధాని నరేంద్ర మోదీ

**ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి**
**యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ**
**వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి**



భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# 2047 నాటికి ఎయిర్ పోర్టుల సంఖ్య 350కి పెంపు

## -: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



2047 నాటికి దేశంలోని విమానాశ్రయాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 164 నుండి 350కి పెంచడమే లక్ష్యమని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆయన మాట్లాడుతూ, భారత విమానయాన సంస్థలు ఇప్పటికే 1,700 కొత్త విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చాయని, వీటి రాకతో దేశీయ విమానయాన సామర్థ్యం మూడు రెట్లు వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఏటా 10 నుండి 12 శాతం వృద్ధిరేటుతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్‌గా ఎదగడమే కాకుండా, మూడో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించిందని ఆయన వివరించారు. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించడం ద్వారా గ్లోబల్ సప్లై చైన్‌లో భారత్ కీలక భాగస్వామిగా మారనుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# టీ హబ్‌లో ఇతర కార్యాలయాలు వద్దు

**అమెరికా పర్యటన నుంచే సీఎస్‌కు ఫోన్ చేసి సూచనలు**



టీ హబ్‌ను ఒక ప్రత్యేక స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని, అందులోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న కొన్ని ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. టీ హబ్‌ను స్టార్టప్‌ల కోసం ఒక ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. దాని స్వరూపాన్ని మార్చేలా ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేసే ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. ఏ పరిస్థితుల్లోనూ టీ హబ్ ప్రాధాన్యతను తగ్గించవద్దని ఆయన స్పష్టం చేశారు.


# ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించాం

**నరకాసురుడి లాంటి వ్యక్తి మళ్లీ వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్న చంద్రబాబు**

**ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేశామని వెల్లడి**

**గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శ**

గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో



ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు.

"గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు?

4

# సింగరేణి రికార్డులను వెంటనే సీజ్ చేయాలి

-గతంలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం దోచుకుందన్న బండి సంజయ్

-ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు అదే పనిలో ఉన్నారని ఆరోపణ

-రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని వ్యాఖ్య



# కీలక చర్యలు చేపట్టిన ఇండిగో



దేశీయ విమానయాన రంగంలో ప్రముఖ సంస్థ అయిన ఇండిగో తన కార్యకలాపాల నిర్వహణకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో తమ విమానాల రాకపోకల కోసం కేటాయించిన స్లాట్లలో 717 స్లాట్లను ఇండిగో సంస్థ ఉపసంహరించుకుంది. ఇందులో ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ విమానాశ్రయాల నుంచి 364 స్లాట్లు ఉండగా, వాటిలో అధిక శాతం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు చెందినవి కావడం గమనార్హం. విమానాశ్రయం నుంచి విమానం టేకాఫ్ లేదా ల్యాండింగ్ కోసం కేటాయించే వ్యవధిని సాధారణంగా స్లాట్‌గా వ్యవహరిస్తారు. ఇండిగో సంస్థ జనవరి నుంచి మార్చి మధ్య కాలానికి చెందిన స్లాట్లను వదులుకోగా, మార్చి నెలలో అత్యధికంగా 361 స్లాట్లను ఖాళీ చేసినట్లు సమాచారం. గత డిసెంబరులో ఇండిగో సంస్థ వేల సంఖ్యలో విమాన సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితులను తీవ్రంగా పరిగణించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఇండిగో వింటర్ షెడ్యూల్‌లో 10 శాతం కోత విధించింది. ఈ చర్యల అనంతరం ఇండిగో కార్యకలాపాలు క్రమంగా స్థిరపడినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలే ప్రసక్తే లేదు

**-చట్టబద్ధంగానే విచారణ జరుగుతోందని వ్యాఖ్య -చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్తేమీ కాదన్న జూపల్లి**

ఫోన్ ట్యాపింగ్ కేసులో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షగా చిత్రీకరించడం పూర్తిగా తప్పని, ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి... ఈ కేసులో ప్రజాస్వామ్య పద్ధతిలో, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌లో పాత్రధారులు ఎవరు? దీని వెనుక సూత్రధారులు ఎవరు? అన్నది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే విజిలెన్స్, భద్రతా వ్యవస్థలను దుర్వినియోగం చేయడం దిగజారుడుతనమేనని వ్యాఖ్యానించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన చర్యలను చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తే చేయకూడదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో ఎవరినీ లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకోవడంలేదని, పూర్తిగా చట్టబద్ధంగానే విచారణ సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని అప్పట్లోనే వి.ప్రకాశ్ అనే వ్యక్తి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తన ఫోన్ ట్యాప్ అయినట్టు గతంలో వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు. ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి కూడా ఇదే విషయం చెప్పారని అన్నారు. మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైందన్న ఆరోపణలు అప్పట్లో వచ్చాయని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరికొందరు కూడా తమ ఫోన్లు ట్యాప్ అయి ఉండొచ్చని అంగీకరించారని జూపల్లి తెలిపారు. కేటీఆర్‌కు కేవలం 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని, ఆయనను నేరస్తుడిగా పరిగణించలేదని మంత్రి స్పష్టం చేశారు. సాక్షిగా




సమాచారం కోసం మాత్రమే విచారణకు పిలిచామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌ను కూడా గతంలో అక్రమంగా అరెస్ట్ చేసిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ... చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్త విషయం కాదన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుపై కూడా మంత్రి ప్రశ్నలు సంధించారు. కీలక సమయంలో ఆయన అమెరికాకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు తిరిగి భారత్‌కు వచ్చారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులకు అనేక కారణాలున్నాయని, వాటిపై కూడా సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

# రక్తహీనతపై అవగాహన పెంచుకోండి,

## -అరకు టిడిపి ఇంచార్జ్ సియ్యారి దొన్నుదొర




అక్షర విజేత అరకు లోయ..
కేంద్ర విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో శనివారం అరకువేలి మండల కేంద్రంలో గల ప్రభుత్వ మహిళా కళాశాలలో సికిల్ సెల్ ఎనీమియా అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరకువేలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

గిరిజన ప్రాంతంలో రక్తహీనత తో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని సికిల్ సెల్ ఎనీమియతో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశార గిరిజన ప్రాంతాల్లో బ్లడ్ బ్యాంక్ లేక రక్తం విశాఖపట్నం నుండి తీసుకురాడం చాలా దూర ప్రాంతం నుండి రావడం గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి పర్యటన లో సికిల్ సెల్ ఎనీమియా గురించి వివరించగా గిరిజన సమస్యలు తెలుసుకుని బ్లడ్ బ్యాంక్ కొరకు సుమారు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని. పవన్ కళ్యాణ్ గారికి గిరిజన ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా గురించి అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోకరమని విద్యార్థులు మీరందరూ రక్తంపై అవగాహన చేసుకొని మీ ప్రక్కన ఉన్న వారికి రక్తహీనత గురించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అరకు వ్యాలీ మండల అధ్యక్షులు లోక్కోయి మహదేవ్ మాజీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు పెదలబుడు సర్పంచ్ పెట్టేలి దాసుబాబు మండల ప్రధాన కార్యదర్శి పాంగి రాజు అరకువేలి నియోజకవర్గ ఎస్టీ అధ్యక్షులు బురిడి కొములు నాయుడు చినలబుడు గ్రామ కమిటీ అధ్యక్షులు పాంగి భగత్ రామ్ తెలుగుయువత అరకువేలి నియోజకవర్గ అధ్యక్షులు సియ్యారి అజయ్ దొర టీన్సప్ అరకు నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర టీన్సప్ అరకు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దేశ్వర రావు పాల్గొన్నారుబి




# వైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం




అక్షర విజేత బి నల్లజర్ల :
ఓటు వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మన ఓటే మన తల రాతను మారుస్తుందని వైజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అరవిందకుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు ప్రకాశరావుపాలెంలో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని జాతి నిర్మాణంలో భాగం పంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కుల, మత, దానికి, పేద తారతమ్యం లేకుండా ప్రజలందరికీ ఓటు హక్కును కల్పించిన ఘనత మన రాజ్యాంగానికే దక్కుతుందన్నారు. స్వేచ్ఛాయుతంగా, నిర్భయంగా మన ఓటు హక్కును వినియోగించుకున్న రోజున మనమే పాలకులమని ఆయన గుర్తు చేశారు.ఓటు విలువ గ్రహించి సమాజంలోని నిరక్షరాస్యులకు దాని ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ఆఫీసర్ ఎం.మరళీధర్, హెచ్ఓడిలు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీబిజి రామ్ జి స్కీమ్ ను రద్దు చేయాలి.

## 90%నిధులు కేంద్రప్రభుత్వమే భరించాలి.



అక్షర విజేత అరకులోయ..
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2005వ సంవత్సరంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ వన్ ప్రభుత్వ హయాంలో హక్కుగా సాధించుకున్న చట్టం దేశంలోని పేద,మధ్యతరగతి గిరిజన ప్రజలందరికీ చట్టం ద్వారా వంద రోజులు పని ఉండేది పేద మధ్యతరగతి ప్రజల వ్యవసాయానికి పనికిరాని సంత భూముల్లో పనిచేసే వ్యవసాయ యోగ్యంగా మార్చడం ద్వారా ఆ యొక్క రైతు లబ్ధి పొందాడు.అలాగే భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు లాంటి పనులు కల్పించడం ద్వారా ప్రజలందరికీ ఎంతో కొంత మేలు జరిగింది.ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి బస్కి మాజీ ఎంపీటీసీ బురిడీ దశరథ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి కూలీలకు ఇంటింటి ప్రచారంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం బస్కి పంచాయితీ గుగూడు గ్రామంలో కరపత్రాలు పంచుతూ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ మరియు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కలిసి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని తొలగించి దాని స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబిజి రాంజీ స్కీమ్ వలన ప్రజలకు ఒరిగేదేమీ లేదని పాత చట్టం ప్రకారం 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించేది కానీ కొత్తగా తీసుకువచ్చిన స్కీం లో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాలని తెలియజేస్తుంది . ఇప్పటికే రాష్ట్రము ఆర్థిక లోటుతో అనేక హామీలు ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదు ఈ కేటాయింపులతో మరిన్ని ఆర్థిక భారం పెరగడంతో నిధులు కేటాయించక ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి రద్దు చేసే ప్రక్రియ ప్రారంభించిందని ఉపాధి హామీ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లో రద్దు చేయనివ్వమని కేంద్రం మెడలు వంచాయి న చట్టాన్ని సాధించుకుంటామని తెలియజేయడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సంవత్సరానికి ఒక కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనంగా చెల్లించాలని అలాగే పని ప్రదేశంలో టెంట్లు, ప్రథమ చికిత్స పెట్టే,గునపాలు,పారలు పంపిణీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కిల్లో. రఘునాథ్, పూజారి.చందర్, పూజారి.అప్పన్న,బురిడీ. స్వామి,పూజారి. సద్దు, పాంగి.రాందాస్, బురిడీ. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంటర్ కాలేజస్ సాఫ్ట్బాల్ టోర్నమెంట్ లో శ్రీ చుండి రంగనాయకులు కాలేజ్ టీం ప్రధమస్థానం కైవసం




గణపవరం అక్షర విజేత
జనవరి 22,23 తేదీలలో ఆర్ వి ఆర్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంటర్ కాలేజస్ సాఫ్ట్బాల్ టోర్నమెంట్ 2025 -26 సంవత్సరం శ్రీ చుండి రంగనాయకులు కాలేజ్ టీం పదమస్థానం కైవసం చేసుకుంది టీంలో నలుగురు విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు సెలెక్ట్ అయినా ప్లేయర్స్ నేమ్స్ నరేంద్ర బీకాం సెకండ్ ఇయర్ సాయి బీకాం సెకండ్ ఇయర్ సాగర్ బాబు బీకాం సెకండ్ ఇయర్ భూపతి బీఎస్సీ ఫస్ట్ ఇయర్ అవటం జరిగింది గత 13 సంవత్సరంల నుండి సి ఆర్ కాలేజ్ టీం సాఫ్ట్ బాల్ గేమ్ నందు ప్రథమ బహుమతి కైవసం చేసుకుంటూ వస్తుంది సి ఆర్ కాలేజ్ యాజమాన్యం వారు ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్ డైరెక్టర్ చుండి రంగనాయకుల గారు విద్యతో పాటుగా స్పోర్ట్స్ మరియు ఇతర రంగములలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల బంగారుభవిష్యత్తుకు బాట వేస్తున్నారు సి ఆర్ కాలేజీ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు ఇటీవల జరిగిన డీఎస్సీ మరియు పోలీస్ కానిస్టేబుల్ రిక్రూమెంట్ లో మా విద్యార్థులు స్పోర్ట్స్ కోట నందు సెలెక్ట్ అవటం జరిగింది విద్యార్థులను పిడి నాగేంద్రబాబు ను కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపాల్ మరియు స్టాప్ అందరూ అభినందించారు

# గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం.

## ఎంపీడీవో సిహెచ్. సీతామహాలక్ష్మి.

అక్షర విజేత చింతపల్లి :
77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుందామని, స్థానిక ఎంపీడీవో సీ హెచ్ సీతా మహాలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని ఈ నెల 26 న మండల పరిషత్ కార్యాలయం ఆవరణ లో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.జాతీయ జెండా ఆవిష్క రణ కార్యక్రమం నకు స్థానిక ఎం పి పి కోరాబు అనూష దేవి, జెడ్ పి టి సి పోతురాజు బాలయ్య, ఏ ఎం సి చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత లు ముఖ్య అతిథులుగా హాజరుకా నున్నారని ఆమె తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఈ వేడుకల కు , మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పీసా కమిటీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు,



ముఖ్యం గా పాత్రికేయులు విధిగా హాజరై గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు.

# జి రాంజీ పథకం వద్దు. గాంధీ ఉపాధి చట్టం ముద్దు

పత్తికొండ
పత్తికొండ:వి బి రాంజీ పేరును వచ్చిన గ్రామీణ పథకం మాకు వద్దు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టమే మాకు ముద్దు అంటూ శనివారం పత్తికొండ పట్టణంలోని 18 19 వార్డు కుమ్మరి వీధి లక్ష్మీ టాక్స్ వెనక ఉన్న కాలనీలలో సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర అధ్యక్షతన ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు దస్తగిరి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో వామపక్షాల కృషి వల్ల ఎన్నో ఉద్యమాల వల్ల వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ముజువాని ఓటుతో వి బి జి రాంజీ పేరున మార్చడం వెనుక ఆంతర్యం ఏమిటని చట్టం ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతంలో వలసలు వెళ్లకుండా నివారించడం వల్ల కేంద్ర ప్రభుత్వంపై పడుతున్న భారాన్ని చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై 40% మోపడం ఏదో ఒక రోజు రాష్ట్ర ప్రభుత్వం కూడా 40% భారాన్ని మోయలేక ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేయాలన్న దురుద్దేశంతోనే ఇలాంటి ఎత్తుగడలు కొనసాగిస్తున్నాయని దీనిని గ్రామీణ ప్రాంతంలో కరువు పనికి పోయే ప్రతి ఒక్క వ్యక్తి యువకులు నిరుద్యోగులు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని వారి యొక్క నిరసనను తెలపాలని వారు పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దహుల్తి రాజుల కారప్ప, డివైఎఫ్ఐ నాయకులు జయప్రకాశ్ రెడ్డి, హుల్తిన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణ కై స్టాపర్స్ వితరణ

అక్షర విజేత గోపాలపట్నం:: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ నియంత్రణ కొరకు నగరంలో గల ప్రముఖ షాపింగ్ మాల్ ఎస్ ఆర్.షాఫింగ్ మాల్ యాజమాన్యం 25 స్టాపర్స్ ను గోపాలపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బహూకరించారు,వీటిని ట్రాఫిక్ ఎసిపి శుక్రవారం వినియోగం లోకి తీసుకువచ్చారు,ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యాజమాన్యం కు పోలీస్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,అలాగే నేషనల్ రోడ్ సేఫ్టీ నెల సందర్భంగా వాహనదారుల కు వినియోగదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు అందురూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, సామాజిక బాధ్యత గుర్తెరిగి ట్రాఫిక్ నియంత్రణ కు,ప్రమాదాల నివారణకు,ట్రాఫిక్ పోలీసులకు అవసరమైన పనిముట్లను పోలీసులకు అందజేయాలని ఎసిపి కోరారు, కార్యక్రమంలో వెస్టు ట్రాఫిక్ సిఐ కె.సురేష్, గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ ఐ ఆర్.సూరిబాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# సైకిళ్లాట..!

**-ఈచేత్తో ఇచ్చి ఆచేత్తో లాక్కున్న వైనం-గిరిజన విద్యార్థినులపట్ల మెంటాడ ఉపాధ్యాయులు విషం**

**-సుదూర గ్రామాల నుంచి వస్తున్న అడవి బిడ్డలు-వారికిచ్చినవి వేరొకరికి బదలాయింపు**

**-హైస్కూలుకు అత్యంత సమీపాన వారి ఇళ్ళు -అయ్యవార్ల తీరుపై గిరిపుత్రులు ఆవేదన**

**-విచారణ జరిపించి చర్యలు: డిప్యూటీ డీఈఓ మెహనరావు**



అక్షర విజేత మెంటాడ:
మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలకు చెందిన178 మంది విద్యార్థినులకు నేషనల్ హైవే అథారిటీవారు మూడురోజుల క్రితం పంపిణీ చేసిన సైకిళ్ళు విషయంలో మెంటాడ హైస్కూల్ హెడ్మాస్టర్ అత్యుత్సాహం 27మంది గిరిజన విద్యార్థినులపాలిట శాపంగా మారింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంకింద ఎన్ కే సీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసిన ఈ సైకిళ్లను ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్, బొబ్బిలి డిప్యూటీ డీఈఓ కె. మోహనరావుల చేతుల మీదుగా వీటిని అందుకున్నవారిలో మెంటాడ,చల్లపేట, జయతి, పోరాం, పెదమేడపల్లి, జీటీపేట, కుంతినవలస, ఆంధ్ర హైస్కూళ్లతోపాటు రామభద్రపురం మండలం పాతరేగ జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులున్నారు.
లబ్దిదారుల్లో మల్లేడు వలస, సంగంగుడ్డివలస, గూడెం, సాలిపేట తదితర గ్రామాలకు చెందిన 27మంది గిరిజన విద్యార్థినులు కూడా ఉన్నారు. సరైన రహదారి సౌకర్యానికి నోచుకోకపోయినా వీరంతా ప్రతిరోజూ ఎన్నో ప్రయాసలకు గురవుతూ కాలినడకన ఐదారు కిలోమీటర్లు దూరానున్న మెంటాడ హైస్కూల్ కు వచ్చి వెళ్తుంటారు. స్థానికులతోపాటు హైస్కూల్ ఉపాధ్యాయులుకూ ఈ విషయం తెలియందికాదు. సైకిళ్ళు అందడంతో ఇక్కట్లు తొలగినట్టేనని అందరూ సంతోషిస్తున్న సమయంలో, ఒక్కరోజు కూడా తిరక్కముందే గురువారం ఇచ్చిన సైకిళ్ల లును శుక్రవారం వారం ఆ గిరిజన బాలికలనుంచి లాక్కొని, వాటిని మండల కేంద్రం మెంటాడకు చెందిన విద్యార్థినులకు బదలాయించడం చర్చాంశంగా మారింది. హైస్కూలుకు కూతవేటు దూరంలో ఉన్న విద్యార్థినులకోసం ఐదారు కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే గిరిజన విద్యార్థినులకు అన్యాయం చేయడమేమిటన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
ఇదే విషయాన్ని హైస్కూల్ హెడ్మాస్టర్ రఘురామ్ వద్ద ప్రస్తావిస్తే ఎవరైనా విద్యార్థులే కదా? మేమే ఇచ్చాం.. మేమే తీసుకున్నాం.. నేను సైకిల్ తొక్కడం లేదు కదా.. అన్న రీతిలో నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. డిప్యూటీ డిఈఓ మోహనరావు వివరణ కోరగా పరిశీలిస్తానని చెప్పుకొచ్చారు. సైకిల్ లు పదవ తరగతి బాలికలకు ఇవ్వాలి.. తప్పిదం ఎక్కడ జరిగిందో దీనిపై విచారణ జరిపి బాధ్యులనుంచి సంజాయిషీ కోరనున్నట్టు చెప్పారు. మొత్తమ్మీద, గిరిబిడ్డలకు తొలిరోజు ఇచ్చిన సైకిళ్లను మరునాడే తిరిగి తీసుకోవడంపై స్థానికంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ విషయం గిరిజన శామంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పారు.

# ఆదోని జిల్లా డిమాండ్‌కు ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి మద్దతు

**- మంత్రాలయంలో బంద్‌తో ఉద్యమానికి భారీగా తరలివచ్చిన జనం**





అక్షర విజేత: మంత్రాలయం
ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం అమరేష్ ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గంలో నిర్వహించిన ఆదోని జిల్లా బంద్ శాంతియుతంగా, ఘన విజయాన్ని సాధించింది. ఈ బందుకు మంత్రాలయం పట్టణం మరియు మండల పరిధిలోని పలు వ్యాపార సంస్థలు, ప్రభుత్వప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొన్నారు.
బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ్యులు . వై. బాలనాగి రెడ్డి తన అనుచర బృందంతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. రాఘవేంద్ర కూడలి వద్ద సుమారు గంటసేపు జరిగిన ధర్నాలో ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలోనే అత్యంత వెనుకబడిన డివిజన్లలో ఆదోని ఒకటని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతున్న ఆదోని జిల్లా ఉద్యమానికి వ్యతిరేకంగా స్వార్థపూరిత వ్యాఖ్యలు చేస్తున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యేను ఉద్దేశించి, దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మిగనూరు జిల్లా కావాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని నేరుగా అడగాలని వ్యాఖ్యానించారు. పరిపాలన సౌలభ్యం కలగాలన్నా, రెవెన్యూ సేవలు ప్రజలకు అందుబాటులో రావాలన్నా ఆదోనిని జిల్లాగా చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.
జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ, మార్కాపురం, మదనపల్లె, గుంటూరు, కాకినాడ వంటి జిల్లాలతో పోల్చుకుంటే ఆదోని డివిజన్ భౌగోళికంగా ఎంతో విస్తారంగా ఉందన్నారు. ఆదోనిలో ఆర్టీవో కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తే వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి సాధ్యమవుతుందని, పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించవచ్చని, విద్యావైద్య సేవలు ప్రజలకు చేరువవుతాయని అన్నారు. జిల్లా కార్యాలయాలు కేవలం 40 కిలోమీటర్ల పరిధిలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, అన్ని అర్హతలు ఉన్న ఆదోనిని పాలక ప్రభుత్వం తక్షణమే జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భాస్కర్ యాదవ్, మాల ఉసేని, మోహన్, విజయుడు, కుమార్, దేవపుత్ర, నరసింహ పాల్గొన్నారు. అలాగే వైసీపీ సర్పంచ్ తెల్లాబండ్ల బీమయ్య, రఘు, పురుషోత్తం రెడ్డి, బూదూరు లక్ష్మీనారాయణ రెడ్డి, పెద్దకడబూరు రామ్మోహన్ రెడ్డి మంత్రాలయం సుందర్రాజు, రాజు , వివిధ సంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు మోహన్,దస్తగిరి, రవి, కర్ణ, గబ్రియేల్, లోకేష్ మరియు వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆదోని జిల్లా ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.

# రహదారి నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**-మంత్రాలయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రామానుజులు హెచ్చరిక**

అక్షర విజేత:మంత్రాలయ
మంత్రాలయ పుణ్యక్షేత్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారిపై స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు మరియు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.
అజాగ్రత్త ప్రయాణాలపై నిఘా: బైకులపై ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ రైడింగ్), ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి అంశాలపై సిఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులను నిలిపివేసి, వారికి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని, అజాగ్రత్త వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించడం జరిగింది.
.. లైసెన్స్ మరియు పత్రాల తనిఖీ: మైనర్లు వాహనాలు నడపడంపై తల్లిదండ్రులకు హెచ్చరికలు జారీ చేశారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించడమే కాకుండా, రక్షణ కవచం యొక్క ప్రాముఖ్యతను వివరించారు..
ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రామానుజులు మాట్లాడుతూ.. "మంత్రాలయం ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనదారులు అతివేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయకూడదు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు లాభం కోసం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే వారి పర్మిట్లు రద్దు చేస్తాం. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ప్రమాద రహిత మంత్రాలయంగా మార్చాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ సిబ్బంది మరియు. కానిస్టేబుళ్లు ఈ సోమశేఖర్. విజయ్ కుమార్. సురేంద్రబాబు. పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో నూతన దుకాణాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు.





రామకుప్పం అక్షరవిజేత
కుప్పం వ్యవసాయ మార్కెట్ అనుబంధం మార్కెట్ అయినా రామకుప్ప మినీ మార్కెట్ యార్డులో నూతన కూరగాయల హోల్సేల్ దుకాణాన్ని శనివారం కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆయన బందర్లపల్లి పంచాయతీ కేంద్రంలో గల రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ ధరలతో ప్రభుత్వం అందిస్తున్న యూరియాను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ ఏఎంసీ డైరెక్టర్ పవన్ కుమార్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర దిశగా అడుగులు మంత్రాలయంలో స్వచ్ఛ ఆంధ్ర బి స్వర్ణ ఆంధ్ర

**కార్యక్రమం పాల్గొన్న మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి**

**ఎన్.రాఘవేంద్ర రెడ్డి , బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి.**



అక్షర విజేత:మంత్రాలయం
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రజల జీవితాల్లో నిజమైన మార్పుకు బాటలు వేస్తోందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి యువకుడికి ఉపాధి,ప్రతి గ్రామానికి ప్రగతి చేరాలన్నదే కూటమి ఆశయమని స్పష్టంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,ఎంపీడీఓ నూరజహాన్, ఎక్స్ జడ్పీటీసీ ర్.లక్ష్మయ్య,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, ఏ పీ ఓ భక్తవచలం, పంచాయతి సెక్రటరీ మరియు మంత్రాలయం ఎంపీటీసీ వెంకటేశ్,సొసైటీ డైరెక్టర్ డీసీసీ తిమ్మప్ప, గోల్డ్ నరసింహ తిమ్మప్ప, పవన్ కుమార్, మల్లికార్జున,రఘు, శివ,డేవిడ్, రాజన్న, మేకల నరసింహులు, మండల నాయకులు మరియు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కండి.

**-పార్టీ శ్రేణులకు పాడేరు ఎం ఎల్ ఏ విశ్వేశ్వర రాజు పిలుపు.**



అక్షర విజేత,చింతపల్లి
రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. చింతపల్లి ఏజెన్సీలో శనివారం ఆయన పర్యటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో శనివారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ మేరకు ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు, పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. నియోజక వర్గ పరిధిలో ఏ గ్రామానికి వెళ్ళిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పూర్తిస్థాయిలో ఉందన్నారు ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించి న సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపుని పిలుపునిచ్చారు. అదే క్రమం లో ప్రజలు, పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణకు సంబంధించిన పత్రాలను పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, చింతపల్లి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఎస్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురసా పార్వతమ్మ,, ఏ ఎం సి మాజీ చైర్ పర్సన్ జల్లి హలియా రాణి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి భూసరి కృష్ణారావు, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, పార్టీ చింతపల్లి మండల మాజీ అధ్యక్షుడు మోరీ రవి, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, రాష్ట్ర మరియు జిల్లాకు సంబంధించిన వివిధ అనుబంధ విభాగాల నాయకు లు, మండల కమిటీ అధ్యక్షు లు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించాం

రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనం" అని ముఖ్యమంత్రి అన్నారు.ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. "ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు."మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసి రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పాలన మొదలైందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.

# సింగరేణి రికార్డులను వెంటనే సీజ్ చేయాలి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. రెండు పార్టీలూ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు అదే పనిలో ఉన్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు.కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై విచారణ జరుపుదామా అని మంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానిస్తున్నారని... ఇదంతా చూస్తే రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అర్థమవుతోందని బండి సంజయ్ అన్నారు. సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన గనుల కేటాయింపులు, దోపిడీపై పూర్తిస్థాయి విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో దోపిడీపై ప్రశ్నిస్తే గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు.తెలంగాణ సాధన కోసం సింగరేణి కార్మికులు పోరాటాలు చేస్తే... ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇప్పుడు మరింత ఎక్కువగా గనుల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన చేయకుండా సింగరేణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఆలస్యం జరిగితే అవి తారుమారు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పాలనలో సింగరేణిని అప్పులపాలు చేసి, దోచుకున్న డబ్బుతోనే బీఆర్ఎస్ పార్టీని నడిపించారని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తీసుకొస్తామంటూ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఆ నిధులను మళ్లించడం పరిపాటిగా మారిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మేయర్, ఛైర్మన్ స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతుంటే, అసలు దోషులను సాక్షులుగా ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. ఇలా చేస్తే ఫోన్ ట్యాపింగ్ చేసిన అసలు నిందితులను కాపాడుతున్నట్టేనని ఆరోపించారు. సిట్‌పై ప్రభుత్వ ఒత్తిడి ఉంటే దాని విశ్వసనీయత కోల్పోతుందని హెచ్చరించారు.కేటీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడుతున్నారని, ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ దేవాలయంలో కుటుంబంతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా? అని సవాల్ విసిరారు. హీరోయిన్లు, వ్యాపారులు, బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల నంబర్లను కూడా మావోయిస్టుల జాబితాలో పెట్టి ట్యాపింగ్ చేయలేదా? అని నిలదీశారు.

# స్వచ్ఛతను సేవగా ప్రజలందరూ పాటించాలి

### ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలి నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు

గూడూరు

స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలని గూడూర్ నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు చెప్పారు. సచివాల సిబ్బంది మరి మెప్మా సిబ్బంది తో కలసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగర పంచాయతీ నందు స స ప్రోగ్రాం లో భాగంగా గూడూర్ నగర పంచాయతీ ఆఫీస్ నుండి కర్నూల్ రోడ్ లోని ట్యాంక్ వరకు మున్సిపల్ కార్మికులు మరియు సిబ్బంది మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది ర్యాలీగా వెళ్లి పాత




బస్టాండ్ ఆవరణలో మనవహారం గా నిలబడి ప్రతిజ్ఞ చేయడం జరిగినది మరియు నగర పంచాయతీ కమిషనర్ ఈ వారం థీమ్ ఏమనగా జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర ఆంధ్ర ఈ తీమును గురించి వివరించడం జరిగినది ప్రతి ఒక్కరూ ఇంట్లో టాయిలెట్ ను ఉపయోగించుకోవాలని మరియు




బహిరంగబలం మూత్ర విసర్జన నిషేధమని కూడా ఇందుమూలంగా కమిషనర్ రమేష్ బాబు తెలియజేయడమైనది ప్రతి ఒక్కరు ఇవి పాటించవలసిందిగా ఆయన సూచించడం కూడా జరిగినది

# మళ్లీ జగనన్నను సి.ఎం.ని చేద్దాం

### వచ్చేది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వమే వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,

జనవరి 24 . కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎస్ఈసీ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ధీమాకోడుమూరు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అధికారంలోకి వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, కుడా మాజీ చైర్మన్, వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ధీమా వ్యక్తం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచే మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ గారి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని సమగ్రంగా క్రమపద్ధతిగా, పారదర్శకంగా పూర్తిచేయడానికి ఒక ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన నడుస్తోంది. రౌడీ రాజ్యం రాజ్యమేలుతోంది. ఈ అప్రజాస్వామిక పాలనను తరిమికొడదామని,. రాజన్న రాజ్యాన్ని వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకొని తెచ్చుకుందామన్నారు. మళ్లీ వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ డా" ఆదిమూలపు సతీష్ ధీమా వ్యక్తం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచే మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారికి గుర్తింపు కల్పించాలన్నదే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలబడాలన్న సంకల్పంతోనే ఈ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో పార్టీని మరింత పటిష్టం చేసి, రానున్న రోజుల్లో వైయస్ జగన్ గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు గుర్తింపు కల్పిస్తున్నందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోడుమూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామ,వార్డు,మండల స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు.ఉత్సాహవంతులు, పార్టీ కోసం పనిచేసే సమర్థులైన నాయకులందరికీ సముచితమైన అవకాశాలు కల్పిస్తూ గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.గజమాలతో సత్కారం

వైయస్ఆర్‌సీపీ నేతలు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్, మాజీ ఎంపీ,పార్లమెంట్ ఇంచార్జ్ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే మణిగాంధీని పార్టీ నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ చైర్మన్ జే వెంకటేశ్వర్లు, ఎంపీపీ సునీతమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు హనుమంత్ రెడ్డి, కొంతలపాడు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు మధుశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌతం, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా అనుబంధం విభాగాల నాయకులు, పోలకుల ప్రభాకర్ రెడ్డి,మండల కన్వీనర్లు రమేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, మోహన్ బాబు, రామాంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోడుమూరు గా అనుబంధ విభాగల అధ్యక్షులు, మండలాల అనుబంధ విభాగల నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నియోజకవర్గం జిల్లా పార్టీ నాయకులు, జిల్లా అనుబంధ నాయకులు, నియోజవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండలాల కన్వీనర్లు, మండలాల అనుబంధాల విభాగ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## ఆర్ అండ్ ఆర్ కాలనిల్లో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలు తూటికుంట, కొరుటూరు పంచాయతీల పరిధిలో మండల కూటమి అధ్యక్షుల సహకారంతో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మైదానంలోకి దిగిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా క్రికెట్ ఆడి యువతను ఉత్సాహపరిచారు. ఆయన ఆటను చూసిన క్రీడాకారులు, ప్రేక్షకులు ఉత్సాహంతో చప్పట్లతో అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు దృష్టి సారించడం ఆనందకరమని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో క్రీడలకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,బీజేపీ మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు, చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, పోసి రెడ్డి, నాలి శ్రీనివాస్, తోట బాలు, గూడెల్లి లక్ష్మీనారాయణ, సిరిబత్తుల మధు, కోలా మధు, పాలోజి దుర్గా ప్రసాద్, సర్పంచ్‌లు, కూటమి నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుట్టాయగూడెం మండలంలో పెద్దపులి సంచారం

### పశువులపై దాడి జరిగిన ప్రాంతాన్ని అటవీ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.





అక్షర విజేత జీలుగుమిల్లి

బుట్టాయగూడెం మండలంలో ఇటీవల పెద్దపులి సంచారం కారణంగా పశువులపై దాడి జరగడం తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సంఘటన స్థలాన్ని అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యక్షంగా సందర్శించారు.మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపంలో గత రాత్రి దున్నపై పెద్దపులి దాడి చేసి చంపిన ప్రదేశాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, దాడి జరిగిన విధానం, పెద్దపులి కదలికలు, పరిసర ప్రాంత పరిస్థితులపై అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి భయాందోళనలను శ్రద్ధగా విని, ప్రజల ప్రాణాలు, పశువుల భద్రతకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుందని భరోసా ఇచ్చారు. అటవీ శాఖ అధికారులతో జరిగిన సమీక్షలో పెద్దపులి సంచారంపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, అటవీ గస్తీని పెంచాలని, అవసరమైన ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు, లైటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అటవీ సరిహద్దు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అప్రమత్తత పెంచాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పశువుల పాకాలను మరింత భద్రంగా ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా సంచరించకుండా ఉండాలని, అటవీ ప్రాంతాలకు సమీపంగా వెళ్లకుండా ప్రజలకు సూచనలు ఇవ్వాలని అధికారులకు తెలిపారు.పెద్దపులి దాడిలో పశువులను కోల్పోయిన రైతుకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలతో పాటు నిలబడి, ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు.

## సి.బి.ఎన్ రఫీకి జ్ఞాపికను అందజేసిన: మాజీ మంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఇన్చార్జి డిఎస్పి



చిలకలూరిపేట అక్షర విజేత చిలకలూరిపేట నియోజకవర్గంలో గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సారథ్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నాడు ప్రారంభమైన ఈ జాతర, నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవంతో ముగిసింది.సంస్కృతికి సోషల్ మీడియా వారధి

ఈ పోటీలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ చేరువ చేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కళ్లకు కట్టినట్లుగా ప్రచారం కల్పించిన ఐ.టీడీపీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ (సి.బి.ఎన్. రఫీ) సేవలను నిర్వాహకులు ప్రత్యేకంగా కొనియాడారుఈ సందర్భంగా మాజీ మంత్రి ,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఇన్చార్జి డిఎస్పి ప్రత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు, ఎడ్ల బల ప్రదర్శన నిర్వాహకుల చేతుల మీదుగా సిబిఎన్ రఫీని మరియు ఐటిడిపి సభ్యులను జ్ఞాపికలను అందజేశారు.